## ఐదు లీటర్ల గుడుంబా, 40 కిలోల పటిక పట్టివేత

తరిగొప్పుల, అక్టోబర్ 17 : మండలంలోని బొత్తలపర్రెలో నిర్వహించిన తనిఖీల్లో 5 లీటర్ల గుడుంబాను సీజ్ చేసి 40 కిలోల పటిక, 20 కిలో నల్లబెల్లంను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. బొత్తలపర్రె గ్రామంలో మంగళవారం ఉదయం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా కనిపించిన వాంకుడోత్ సత్తమ్మ, వాంకుడోత్ రమేశ్‌ను తనిఖీ చేయగా వారి వద్ద 5 లీటర్ల గుడుంబా లభించింది. 40 కిలోల పటిక, 20 కిలోల నల్లబెల్లం కనిపించడంతో స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. నిందితులను విచారించగా చిల్పూరు మండలం ఫత్తేపూర్ గ్రామానికి చెందిన గుగులోత్ ప్రవీణ్ వీటిని సరఫరా చేసినట్లు వారు పేర్కొన్నారు. వీరి వద్దనున్న బైక్‌ను సీజ్ చేసి, నిందితులపై వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గుడుంబాను తయారు చేసినా, విక్రయించినా నేరమని, అలాంటి వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ అధికారులు

రాయపర్తి, అక్టోబర్ 17 : జిల్లా పోలింగ్, ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు మంగళవారం పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్, సీఐ శ్రీనివాస్, ఎస్సై దేశిని విజయ్‌కుమార్‌ల బృందం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలు, మండలంలోని రాగన్నగూడెం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయతీ భవనంలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను సందర్శించి పలు సూచనలు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★GNM నర్సులు, అనుభవం గల LAB టెక్నిషియన్స్ & OT అసిస్టెంట్స్ కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2PM
NTW-0305

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం-16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899.
NT-320252

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**CHANGE OF NAME**

★I, FARHATH YASMEEN W/O. MOHAMMED RAFEEQ PASHA, R/o. 3-1-243/6/1, Kakatiya Colony Near Reliance Smart, Alankar Junction Hanamkonda District - 506 001, T.S. have changed my Daughter name as FAIQA (Old Name) to MEHWISH NAAZ (New Name).
NTW-00

**CHANGE OF NAME**

★I, ALMIN ABUWANI, S/o. Madat Ali Abuwani, H.No. 8-8-54, Khojamohalla, GR Gutta, Near Jamat Khana, Warangal-506 002, Changed My Name from ALMIN ABUWANI to ALMIN MADAT ALI ABUWANI for all future purposes.
NT-6224

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# సబ్బండ వర్గాల సంబురం

- బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో సకల జనుల సంక్షేమం
- ఆకట్టుకున్న కేసీఆర్ బీమా, సౌభాగ్యలక్ష్మి, సన్నబియ్యం
- పాత పథకాల కొనసాగింపు
- 'ఆసరా' పింఛన్లు, 'రైతుబంధు' సాయం పెంచుతూ నిర్ణయం



జనగామ, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజలకు ఉద్యమనేత, సీఎం కేసీఆర్ వరాలు కురిపించారు. సకల జనుల కోసం రూపొందించిన బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. సబ్బండ వర్గాలు, వృత్తిదారుల సంక్షేమం, పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన వరాల జల్లుపై అన్నివర్గాల నుంచి ఆనందం వ్యక్తమవుతున్నది. రేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం, కేసీఆర్ బీమా, సౌభాగ్యలక్ష్మి పథకాలతో పాటు వంటగ్యాస్‌పై సబ్సిడీ అందిస్తూ రూ.400కే సిలిండర్ ఇచ్చేలా సీఎం కేసీఆర్ వరాలు కురిపించారు. వీటిలో ప్రజల్లో ఆసక్తికరమైన చర్చ సాగుతున్నది. ఎన్నికల హామీలో ఇచ్చినవి, ఇవ్వనివి కూడా నెరవేరుస్తున్న సర్కార్‌కు పాత పథకాల కొనసాగింపుతోపాటు సాయం పెంచి అమలు చేయడం పెద్ద విషయమేమీ కాదంటున్నారు. ఇప్పటికే రూపాయికి కిలో బియ్యం పథకంతో ప్రభుత్వం పేదలకు కడుపు నిండా తిండి పెడుతున్నది. మరోసారి అధికారంలోకి వస్తే రేషన్‌షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించడం పేద కుటుంబాలకు సంతోషాన్ని కలిగిస్తున్నది. అంతేకాకుండా ప్రతీ కుటుంబానికి బీమాతో ధీమా కల్పించడం, ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచి, పేద మహిళలకు నెలకు రూ.3 వేల గౌరవభృతి చెల్లింపు, రైతుబంధు సాయం, ఆసరా పింఛన్ల పెంపుదల వంటి హామీలపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వీరితోపాటు ఉద్యోగులు, అగ్రవర్ణాలు, మైనార్టీల సంక్షేమంపై కేసీఆర్ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో హామీలు ఇవ్వడంపై ఆయా వర్గాలో సంతోషం వెల్లివిరిస్తున్నది. ఎక్కడ చూసినా కేసీఆర్ ప్రకటించిన బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోపైనే విస్తృతంగా చర్చసాగుతున్నది. పేద, బడుగు, బలహీన వర్గాలకు మ్యానిఫెస్టో అంశాలు ఆర్థికంగా అండదండగా నిలిచేలా ఉన్నాయని అభివర్ణిస్తున్నారు. పంట పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.10 వేల నుంచి ఐదేళ్లలో దశలవారీగా రూ.16 వేలకు పెంచుతామని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో రైతుల్లో రెట్టించిన ఉత్సాహం నెలకొన్నది. ఆసరా పింఛన్లు రూ.5 వేలకు, దివ్యాంగుల పింఛన్లు రూ.6 వేలకు పెంచడంపై ఆయా వర్గాలు సంబరాలు జరుపుకుంటున్నాయి. దీనిపై ఆయా వర్గాల ప్రజలు 'నమస్తేతెలంగాణ'తో తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

### మేమంతా కేసీఆర్ సార్‌కే ఓటేస్తం..



జనగామ చౌరస్తా, అక్టోబర్ 17 : మాది పేద కుటుంబం. నాకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు బిడ్డలు. నా భర్త చనిపోయి 20 ఏండ్లు అయింది. మా అమ్మతో కలిసి ఏడుగురం ఉంటున్నం. మాకు తెల్లరేషన్ కార్డుంది, సర్కారోళ్లు నెలకు 42 కిలోల బియ్యం ఇస్తుండ్లు. మేం రోజూ ఆ బియ్యమే తింటున్నం. నిన్న కేసీఆర్ సార్ మీటింగుకు పిలిస్తే పోయినం. ఓట్లైనంకా గరీబోళ్లకు సన్నబియ్యం, నాల్గొందలకే గ్యాస్ ఇస్తనని కేసీఆర్ సార్ అక్కడ సెప్పిండు కదా. మేమంతా ఇన్నం. నాకు పించన్ కూడా ఇస్తుండు కదా. గట్లనే ఇవ్వి కూడా ఇస్తడు. మాకు నమ్మకం ఉంది. గ్యాస్ కొందామంటే రూ.1100 కావాలె. మాతోని అయితదా. సిలిండర్ మూలకేసిన, ఇప్పుడైతే కట్టెల పొయ్యి మీదే వొండుతున్న. ఇంక గరీబోళ్లకు కేసీఆర్ పించిని పైసలు పెంచుతనండు, ఖాళీ జాగుంటే ఇల్లు కట్టిస్తనండు. ఇంకేం కావాలే.. మనిషి బతకనీకి. అందుకే ఎవరు ఏమన్నా అనుకోని.. మేమైతే కేసీఆర్‌కే ఓటేస్తం.

**-ఠాంక్ శోభా కౌర్, నిరుపేద మహిళ, జనగామ**

### కేసీఆర్ బీమాతో కుటుంబాలకు ధీమా..



బచ్చన్నపేట, అక్టోబర్ 17 : ప్రస్తుతం రైతుబీమా తరహాలో తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేయడం అభినందనీయం. బీమాకు సంబంధించిన ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పడం గొప్ప మాట. రైతుబీమా తరహాలో కుటుంబంలో ఎవరైనా చనిపోతే వారికి వెంటనే రూ. 5 లక్షలు అందించే బృహత్తర పథకం ఇది. సీఎం కేసీఆర్ చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం చరిత్ర సృష్టిస్తోంది. ఏది చేసినా పది మందికి మంచి జరిగేలా మ్యానిఫెస్టో రూపొందించారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్‌కే ఓటేసి గెలిపిస్తాం.

**-పిన్నింటి కావ్యశ్రీరెడ్డి, జాగృతి మాజీ మండల అధ్యక్షురాలు, బచ్చన్నపేట మండలం**

### మహిళలకు భృతి సంతోషకరం..



పాలకుర్తి, అక్టోబర్ 17 : బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో పేదలకు అనుకూలంగా ఉంది. ఎన్నికల అనంతరం అర్హులైన మహిళలందరికీ రూ.3 వేల చొప్పున భృతి ఇస్తామని సీఎం కేసీఆర్ చెప్పారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారు. మహిళా సంక్షేమం కోసం ప్రాధాన్యమిస్తున్నారు. వంట గ్యాస్ ధరను కేంద్ర ప్రభుత్వం పెంచిన సందర్భంగా సిలిండర్‌ను రూ.400 ఇస్తామనడం ఆనందంగా ఉంది. ఈ నిర్ణయం పేదలకు ఎంతగానో మేలు చేస్తుంది. పేద, మధ్య తరగతి ప్రజలు, అన్ని వర్గాల బాగోగుల కోసం సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారు.

**-గుడికందుల సౌమ్య, పాలకుర్తి**

### అన్నదాతలను ఆదుకుంటున్న సీఎం కేసీఆర్ ..



జనగామ రూరల్, అక్టోబర్ 17 : సమైక్య పాలనలో రైతులను ఎవరూ పట్టించుకోలేదు. ఎరువులు, విత్తనాల కోసం రైతులు ధర్నాలు చేయాల్సి వచ్చేది. తెలంగాణ రాష్ట్రం వచ్చినాక అలాంటి పరిస్థితి లేదు. అన్నదాతల సంక్షేమానికి సీఎం కేసీఆర్ బంగారు బాటలు వేసేలా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో రూపొందించారు. గతంలోనే రైతుల కష్టాలను చూసిన సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలు తీసుకొచ్చారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రైతుబంధు, రైతుబీమా పథకాలతోపాటు వ్యవసాయానికి నిరంతరం ఉచిత విద్యుత్, అందుబాటులో విత్తనాలు, ఎరువులు అందిస్తున్నారు. రైతు పండించిన ధాన్యం దళారుల పాలు కాకుండా గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతులను ఆదుకుంటున్నరు.

**-పుప్పాల కరుణాకర్, రైతు, సిద్దెంకి**

### మనసున్న మహానేత సీఎం కేసీఆర్



జఫర్‌గఢ్, అక్టోబర్ 17 : బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన 2023 ఎన్నికల మ్యానిఫెస్టో పేదలకు ఎంతో మేలు చేస్తుంది. తెల్ల రేషన్‌కార్డు ఉన్న అందరికీ సన్నబియ్యం ఇస్తామని చెప్పడం ఆనందంగా ఉంది. ఇప్పటికే ఆసరా పథకంలో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు నెలకు రూ.2,016 చొప్పున ఇస్తుండగా, ఎన్నికల అనంతరం వచ్చే మార్చి నెల నుంచి రూ.3,016కు పెంచుతామని సీఎం కేసీఆర్ చెప్పారు. దివ్యాంగులకు రూ.4,016 నుంచి మరికొంత పెంచుతామన్నారు. వంటగ్యాస్‌ను సబ్సిడీపై రూ.400కే ఇవ్వడం వల్ల పేదలకు మేలు చేకూరుతుంది. మేమంతా సీఎం కేసీఆర్‌కే ఓట్లేస్తం.

**-బోరగాని గోపాల్, సాగరం**

### సన్న బియ్యంతో పేదలకు మేలు



పాలకుర్తి, అక్టోబర్17: తెల్ల రేషన్ కార్డున్న నిరుపేదలకు సన్న బియ్యం అందిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడం మంచి నిర్ణయం. మేము దుకాణంలో కొనుక్కుంటే నెలకు రూ.2 వేల దాక ఖర్చవుతున్నది. సన్న బియ్యం సర్కారు ఇస్తే ఆర్థికంగా ఇబ్బందులు తప్పుతాయి. పేదలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న సీఎం కేసీఆర్ సార్‌ను మరువం. ఈ ఎన్నికల్లో సార్‌ను మళ్లీ గెలిపిస్తం.

**-గుంజె సారమ్మ, పాలకుర్తి**

### రైతుల కోసం సంక్షేమ పథకాలు..



జఫర్‌గఢ్, అక్టోబర్ 17 : సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమానికి చేస్తున్న కృషి అంతా, ఇంతా కాదు. ఇప్పటి వరకు దేశంలో ఏ ముఖ్యమంత్రి, ఏ ప్రభుత్వం కూడా ఇంతగా పట్టించుకోలేదు. సమైక్య పాలనలో రైతుల కష్టాలను, కన్నీళ్లను గమనించిన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం రాగానే పెద్ద మనసుతో రైతుబంధు పథకాన్ని చేపట్టారు. వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నారు. రైతుబంధు సాయాన్ని ఎకరానికి రూ.10 వేల నుంచి క్రమంగా రూ.16 వేలకు పెంచుతామని మ్యానిఫెస్టోలో పేర్కొనడం రైతులకు ఆనందంగా ఉంది. బీఆర్‌ఎస్ ను గెలిపించుకుంటాం.

**- సింగారపు సతీశ్, జఫర్‌గఢ్**